కరోనా వ్యాక్సిన్ వేయించుకోవాలని డీఎంహెచ్ఓ రత్నావళి కోరారు.

# రైల్వే డబ్లింగ్ పనుల పరిశీలన

- రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రారంభించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం గజానన్ మాల్యా

దొనకొండ/కురిచేడు/గిద్దలూరు రూరల్: గుంటూరు- గుంతకల్లు సింగిల్ లైన్ రైల్వే రూట్‌ను డబుల్ లైన్ రూటుగా మారుస్తున్నారు. రైల్వే లైన్ డబ్లింగ్ పనులను, అండర్ బ్రిడ్జి పనులు, విద్యుత్ లైన్ల ఏర్పాటును జిల్లాలోని పలు చోట్ల దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గజానన్ మాల్యా సోమవారం పరిశీలించారు. దొనకొండ, కురిచేడు, గిద్దలూరు మండలంలోని దిగువమెట్ట రైల్వే స్టేషన్లను ఆయన తనిఖీ చేశారు. దొనకొండ వద్ద నూతనంగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రారంభించారు. దొనకొండ స్టేషన్‌లోని సిగ్నల్ వ్యవస్థ, డబ్లింగ్ పనులు, విద్యుత్ లైన్లు, నూతన భవనాలు, హాస్పిటల్‌ను పరిశీలించారు. కురిచేడు రైల్వే స్టేషన్ పరిసరాలను, స్టేషన్‌లో వసతులను జీఎం పరిశీలించారు. జీఎం వెంట గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ మోహన్‌రాజా, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ ధనుంజయులు, ఆర్‌పీఎఫ్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ గుంటూరు కే సత్యహరప్రసాద్, డీఈఎన్ గౌతమ్, సీనియర్ ఎలక్ట్రికల్ అధికారి సూర్యనారాయణ, పీసీపీఎం శివప్రసాద్, స్టేషన్ సూపరింటెండెంట్ వి.కృష్ణ, రైల్వే అధికారులు, సిబ్బంది ఉన్నారు.

**సమస్యల వినతి:**

- రైల్వే జీఎం గజానన్ మాల్యాను దొనకొండలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్, ఎంపీటీసీ గుంటు అజయ్ తదితరులు ఘనంగా సన్మానించారు. రెండేళ్ల నుంచి కరోనా వల్ల దొనకొండలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపడం లేదని ఆయన దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. అలాగే రిటర్న్ డెమో, గుంటూరు-డోన్ ప్యాసింజరు, హుబ్లీ-విజయవాడ ప్యాసింజర్లు పునః ప్రారంభించాలని, రాత్రి వేళల్లో ఎక్స్‌ప్రెస్‌లు నిలుపుదల చేయాలని వినతి పత్రాలిచ్చారు.
- కురిచేడు పరిధిలో నిర్మిస్తున్న రైల్వే అండర్ పాస్‌లు నాణ్యత లేవని, కొన్ని అసంపూర్తిగా వదిలేశారని విలేకరులు జీఎం దృష్టికి తీసుకెళ్లగా.. దానిపై పూర్తి వివరాలు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.
- దిగువమెట్ట రైల్వే స్టేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు వాటర్‌మెన్లను కరోనా నేపథ్యంలో తొలగించారని, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని జీఎంకు వినతి పత్రం అందజేశారు. క్రిష్ణంశెట్టిపల్లె స్టేషన్‌ను పర్మినెంట్ హాల్ట్ చేయాలని, ప్లాట్‌ఫాం ఎత్తులేపాలని కోరారు.



కురిచేడులో సిబ్బందికి సూచనలు చేస్తున్న జీఎం గజానన్ మాల్యా